క్లుప్తంగా

గుండానికి తరలివచ్చిన భక్తులు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కోర్నపల్లె సమీపంలో కొలువైన గుండం ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. కార్తీక మాసం మూడవ శనివారం కావడంతో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ఆకుపూజ, అభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బలిజ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. చెక్క భజన కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

డోన్ టౌన్ : పట్టణంలోని శ్రీతత్వమసి అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తనవంతుగా శనివారం మండ్ల శివరామ మూర్తి, పార్వతిదేవి దంపతులు రూ.1,00,116 విరాళంగా అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి దాత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగదును ఆలయం కమిటీ సభ్యులు చలం, ప్రకాష్, ఎల్లూరు సతీష్‌కు ఇచ్చారు.

పౌష్టికాహార సరుకులు పంపిణీ

బేతంచెర్ల: హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను మానవత్వంతో చేరదీయాలని ఐసీటీసీ కౌన్సిలర్ పరమేశ్వరి, లైఫ్‌యువనేత్ర సేవా సమితి గౌరవ సలహాదారు నాగ సురేంద్ర సూచించారు. శనివారం పట్టణంలోని హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎయిడ్స్ బాధితులకు లైఫ్ యువనేత్రా సేవా సమితి ఆధ్వర్యంలో పౌష్టికాహార సరుకులను పంపిణీ చేశారు. సభ్యులు విజయ్, అగ్బర్, గౌస్, తిరుమలేష్, రామక్రిష్ణ, శ్రీను పాల్గొన్నారు.

అదనపు వరకట్నం వేధింపుల కేసు నమోదు

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన వివాహిత దీప్తి ఫిర్యాదు మేరకు భర్తతోపాటు బంధువులపై వరకట్నం వేధింపులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి శనివారం తెలిపారు. రామతీర్థం గ్రామానికి చెందిన తుపాకుల రమేష్ కూతురు దీప్తికి నంద్యాల పట్టణానికి చెందిన రాజారవితేజాతో 2020లో వివాహం అయ్యింది. వరకట్నం కింద పది తులాల బంగారం, రూ.80 వేలు ఇచ్చుకున్నారు. మళ్లీ అదనపు కట్నం తీసుకురావాలని కొద్ది రోజుల నుంచి రాజారవితేజాతోపాటు అతని సోదరుడు నరేష్, జేజి నారాయణమ్మ, తోడుకోడలు సృజన మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు బాధితరాలు ఫిర్యాదులో పేర్కొందన్నారు.

నీటి కుంటలో వ్యక్తి మృత దేహం

బనగానపల్లె రూరల్ : మండలంలోని చిన్నరాజుపాలెం గ్రామ సమీపంలోని మద్దిలేటిస్వామి ఆలయ సమీపంలో ఉన్న నీటి కుంటలో శ్రీకాంత్‌నాయక్(26) మృతదేహం శనివారం లభించినట్లు ఇన్‌చార్జీ ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన శ్రీకాంత్‌నాయక్, లక్ష్మీభాయి దంపతులు కూలీ పనులు చేసుకొని జీవిస్తున్నారు.శ్రీకాంత్‌నాయక్ మద్యానికి బానిసయ్యాడు. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటికి వెళ్లాడని, మద్యం మత్తులో నీరు తాగేందుకు వెళ్లి కుంటలో పడింటాడని మృతుడి భార్య అనుమానం వ్యక్తం చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


పరామర్శ

బనగానపల్లె : పట్టణంలోని కరీంబాగ్ కాలనీలో నివాసం ఉంటున్న కై ప గ్రామానికి చెందిన మహేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం రాత్రి ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం బాగలేకపోవడంతో నంద్యాలలోని చికిత్సపొంది ఇంటికి వచ్చిన మహేశ్వర్‌రెడ్డితో ఎమ్మెల్యే మాట్లాడారు. అధైర్యపడొద్దని, ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ మద్దిలేటిరెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు రమణగౌడ్,నరసయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

కరీంబాగ్ కాలనీలో నివాస గృహాల పై 33/కేవీ విద్యుత్ లైన్ వెళ్లడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ వైర్లు తగిలి ఇప్పటికే ఆరుగురు మృతి చెందిన్నట్లు కాలనీ వాసులు ఎమ్మెల్యే కాటసాని దృష్టికి తెచ్చారు. వెంటనే ఎమ్మెల్యే విద్యుత్ ఉన్నతాధికారులతో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. లైన్ మార్పి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఘనంగా పడి పూజ




పూజలు నిర్వహిస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు నియోజకవర్గ సీనియర్‌నేత,అయ్యప్పస్వామి దీక్షమాలదారుడు కాటసానిప్రసాదరెడ్డి స్వగృహంలో అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా కాటసాని ప్రసాదరెడ్డి,సతీమణి కాటసాని సులోచన, కుమారుడు కాటసాని వెంకటసాయినాగిరెడ్డి, కూతురు రాగిణి వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామికి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాలో ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి గురుస్వాములు సుబ్బారెడ్డి, పీసీ పుల్లయ్య, భరతుడు, మురళీ, యోగి, వేనుగోపాల్‌రెడ్డి సత్యంరెడ్డి, రవి, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలోనే సుపరిపాలన

- జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామస్థాయిలోనే సుపరిపాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తిమ్మనాయినపేటలో శనివారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల వివరాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్లు తలుపు తట్టి పింఛన్ సొమ్ము అందిస్తున్న తీరు ప్రజల వద్దకే పాలనకు ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ఉన్న ఊర్లలోనే రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు విత్తనాలు, ఎరువులు సులభంగా లభిస్తున్నాయన్నారు. గతంలో పింఛన్ పొందాలంటే ఎలాంటి పరిస్థితులు ఉండేవో గుర్తు చేసుకోవాలన్నారు. టీడీపీ పాలనలో విత్తనాల పంపిణీ పోలీసుల పహారాలో జరిగేవని గుర్తు చేశారు. పాలనలో జగనన్న విప్లవాత్మక మార్పులు తెచ్చారని, ప్రభుత్వ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో ఇప్పటికే తిమ్మనాయినపేటలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.61 లక్షలతో జల్‌జీవన్ కింద ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులు జరుగుతున్నాయని, పూర్తయ్యాక ఇంటింటికీ కుళాయి కనెక్షన్ అందించి తాగునీటి సమస్య లేకుండా చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ క్రిష్టారెడ్డి, నాయకులు పేరం నందకిషోర్‌రెడ్డి, బాబ్జీ, సుబ్బయ్య, కుమార్, బాసు, శేషఫణిస్వామి, నారాయణ, ఓబులేసు, హుశేన్‌వలి, హుశేన్‌షా, నన్నాజీవలి, బాలమదార్‌సా, దానమయ్య, బాల మలయ్య పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నాయకులు

ప్రజల వద్దకే పాలన ప్రభుత్వ లక్ష్యం

సంజామల: ప్రజల వద్దకే పాలన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని సంజామల మండల ఉపాధ్యక్షుడు చిన్న బాబు తెలిపారు. శనివారం మండల పరిధిలోని పేరుసోముల గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్‌కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి వివరాల డిస్‌ప్లే బోర్డ్‌ను ఎంపీడీఓ నాగకుమార్ తదితర అధికారులతో కలసి వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ దారెడ్డి సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

కోవెలకుంట్ల: అర్హతే ప్రామాణికంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుందామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని 3,4వ గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి తదితరులతో కలిసి వారు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ సయ్యదున్నీసా మాట్లాడుతూ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు రూ. 16.86 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ. 8.05 కోట్లు, వివిధ అభివృద్ధి పనులకు రూ. 4.56 కోట్లు వెచ్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓ గోపినాథ్, పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, చిన్నీ, ఎంఎల్ఓ రమేష్ పాల్గొన్నారు.

విద్య వైద్యరంగానికి పెద్దపీట

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య వైద్యరంగానికి పెద్దపీట వేశారని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రామతీర్థంలో సర్పంచ్ సురేష్‌నాయుడు అధ్యక్షతన శనివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన సంక్షేమ పథకాల ఫ్లెక్సీతో పాటు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు వర్తించిన సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్ రాంమూర్తి తిమ్మరాజు, ఉపసర్పంచ్ పక్కీర్‌సాహెబ్ ఇమాంఖాసీం, ఎంఎల్ఓ మధు తదితరులు పాల్గొన్నారు.



పెరుసోముల : వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల ఉపాధ్యక్షుడు చిన్న బాబు



కోవెలకుంట్లలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు



రామతీర్థంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

15 నుంచి ఆడుదాం ఆంధ్రా

బనగానపల్లె : ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఈ నెల 15వ తేదీ నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్,కబడ్డీ, కోకో పోటీలు సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఉంటాయన్నారు 15 ఏళ్ల నిండిన స్త్రీలు,పురుషులు పాల్గొనవచ్చని, ఈ నెల 10వతేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

6న కబడ్డీ పోటీలు

సంజామల: మండల పరిధిలోని ఆల్వకొండ కాస్ వద్ద వెలసిన కాశినాయన ఆశ్రమం 28 ఆరాధన మహోత్సవం సందర్భంగా ఈ నెల 6న ఆకుమల్లలో నియోజకవర్గం స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వైఎస్ ఖాశీం, దారెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. మొదటి, రెండవ, మూడవ, నాల్గవ బహుమతులు వరుసగా రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.3వేలు, రూ.వెయ్యి చొప్పున విజేత జట్లకు అందజేస్తామన్నారు. ఆసక్తి క్రీడాకారులు డిసెంబర్ 5న ఉదయం 10 గంటలలోపు ఎంట్రీ ఫీజు రూ.400 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

వైభవంగా పాలుట్ల రంగస్వామి కల్యాణం

బేతంచెర్ల : మండల పరిధిలోని గూటుపల్లె గ్రామ సమీపాన కొండల్లో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత పాలుట్ల రంగనాథుడి(రంగస్వామి) కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్తీకమాసం మూడవ శనివారం సందర్భంగా అనవాయితీ ప్రకారం పత్తికొండ మండలం, పందికోన దొరలయిన బాలకృష్ణ నాయుడు, హరికృష్ణ నాయుడు, ప్రకాశ్ నాయుడు, భక్తుల ఆధ్వర్యంలో అర్చకులు విష్ణువర్ధన్ ఆచార్యులు శాస్త్రోకంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

బనగానపల్లె రూరల్ : ఉపాధి పనుల కూలీల సంఖ్యను పెంచాలని ఎన్ఆర్‌జీఎస్ పీడీ రామచంద్రారెడ్డి సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోని సమావేశ భవనంలో బనగానపల్లె, అవుకు, ప్యాపిలి మండలాలకు చెందిన ఏపీఓలు, ఈసీలతో నిర్వహించిన సమీక్షలో పీడీ మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు లేకపోవడంతో ఎక్కువ సంఖ్యలో వలసలకు వెళ్లే అవకాశం ఉందన్నారు. కూలీలు ఇతర గ్రామాలకు వలసలు వెళ్లకుండా సొంత గ్రామాల్లో జరిగే ఉపాధి పనులను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డోన్ క్లస్టర్ ఏపీడీ శ్రీవిద్య, ఏపీఓలు హరికృష్ణ, రమణ, రవీంద్ర, హనీఫా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ రామచంద్రారెడ్డి

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి



మాట్లాడుతున్న భాస్కర్ నాయుడు

బేతంచెర్ల: ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలం గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని జిల్లా మానిటరింగ్ అధికారి భాస్కర్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏపీడీ శ్రీవిద్య, ఎంపీడీఓ వెంగన్న ఆధ్వర్యంలో క్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశం బేతంచెర్ల, డోన్ మండలం ఉపాధి సిబ్బందితో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కరువు మండలాల్లో అదనంగా 50 పనిదినాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌పీలు వేణు, భాస్కర్‌రెడ్డి, ఏపీఓలు శేషన్న, షుకూర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు వెళ్లి ఫించన్ అందజేత

డోన్ టౌన్ : వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ శనివారం కొనసాగింది. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కల్లూరు సత్యమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఉన్న కూతరు దగ్గరికి వెళ్లి శస్త్ర చికిత్స చేయించుకుంది. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ గొల్ల కల్యాణి హైదరాబాద్‌కు వెళ్లి సత్యమ్మకు ఫించన్ సొమ్ము అందజేసింది. వలంటీర్ కల్యాణిని లబ్ధిదారురాలితోపాటు గ్రామస్తులు అభినందించారు.

బనగానపల్లె మండలంలో 95 శాతం పంపిణీ పూర్తి

బనగానపల్లె రూరల్ : మండలంలో వైఎస్సార్ పింఛన్‌కానుక పంపిణీ 95 శాతం పూర్తయిందని ఎంపీడీఓ శివరామయ్య శనివారం తెలిపారు. మండలానికి మొత్తం వివిధ రకాల పింఛన్‌దారులు 12,661 మంది ఉండగా శనివారం సాయంత్రానికి 11,955 మందికి వలంటీర్లు అందజేశారన్నారు.



కల్లూరు సత్యమ్మ పింఛన్ సొమ్ము అందజేస్తున్న వలంటీర్ కల్యాణి

ఈరోజు

అన్న ప్రసాద వితరణ

డోన్ టౌన్ : పట్టణ పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న శ్రీసాంబశివాలయంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొళ్ళి శేషావళి శర్మ తెలిపారు. కార్తీక మాసం పురష్కరించుకొని ధాత్రి నారాయణ స్వరూపమైన ఉసరిక చెట్టుకు ప్రత్యేక పూజలు, సాంభశివునికి రుద్రాభిషేకం ఉంటుందని, మధ్యాహ్నం 1.30 గంటలకు అన్నదానం నిర్వహిస్తామన్నారు.

కార్తీక వనభోజనం

బేతంచెర్ల: పట్టణంలోని శిరిడీ సాయి కల్యాణ మండపంలో ఆదివారం బేతంచెర్ల మండల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం సభ్యులు శనివారం తెలిపారు. ఉదయం ఉసిరిక చెట్టు, రుద్రాభిషేకం, గోపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెడ్డి సోదరులు హాజరై కార్తీక వనభోజన మహోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం

అవుకు: మండల కేంద్రం అవుకు పట్టణంతో పాటు గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని, పేదల ఆర్థికాభివృద్ధికి సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అవుకు పట్టణంలో పలువీధుల్లో దాదాపు కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కావాల్సిందని, అయితే ఈ మండలం 'కుడా' కిందికి లేనందున పనులు ఆలస్యమయ్యాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాది హామీ పథకం కింద రూ.15 లక్షలు, గడపగడప నిధులు రూ.60 లక్షలతోపాటు డిఎంఫ్ నిధులు అవుకు పట్టణానికి అధికంగా కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, అవుకు సోసైటీ చైర్ పర్సన్ చల్లా విజయ భాస్కర్ రెడ్డి, మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ముడియాల జయ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- తొలగింపుపై తప్పుడు ఫిర్యాదులు అందజేస్తే క్రిమినల్ కేసులు
- ఆర్డీఓ వెంకటరెడ్డి

డోన్ టౌన్ : పద్దెనిమిదేళ్ల నిండిన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని ఆర్డీఓ వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో అఖిల పక్ష రాజకీయ పార్టీ నాయకులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. ఓటు హక్కు నమోదుకు ఫారం6, తొలగింపులు, మార్పులు, చేర్పులకు ఫారం 6,7లను వినియోగించాలని సూచించారు. అయితే ఓట్ల తొలగింపునకు సంబంధించి రాజకీయ దురుద్దేశంతో తప్పుడు సమాచారంతో ఫిర్యాదు అందజేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఒక వ్యక్తి ఓట్లు తొలగించాలని ఐదు మందికి మించి దరఖాస్తులు సమర్పిస్తే త్రీమెన్ కమిటీ సభ్యులు విచారించి నిర్ణయం తీసుకుంటారన్నారు. అధికారుల విచారణలో తప్పుడు సమాచారం అని తెలితే దరఖాస్తు చేసిన సదరు వ్యక్తులపై 1950 ఆర్పీ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేస్తామని, ఏడాది జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ విద్యాసాగర్, వైఎస్సార్ సీపీ, బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

ఓటు నమోదు సద్వినియోగం చేసుకోవాలి

డోన్ టౌన్ : అర్హులందరికీ ఓటుహక్కు కల్పించేందుకు శని,ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ వెంకటరెడ్డి ప్రజలకు సూసించారు. శనివారం మండలంలోని ఓబులాపురం, చనుగొండ్ల, కొత్తకోట గ్రామాల్లోని ఓటు నమోదు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆదివారం కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ఓటు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎల్ఓలకు ఆర్డీఓ సూచించారు.

బనగానపల్లె రూరల్ : ప్రత్యేక ఓటు నమోదు కేంద్రాలను శనివారం తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. భానుముక్కల(101), ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి బీఎల్ఓలకు సూచనలు చేశారు.

ప్రాణాపాయం తప్పిందనుకున్నారు... అంతలోనే మృత్యువు కబళించింది!

- బొలోరా వాహనం బోల్తా... తీవ్ర గాయాలతో బయటపడిన డ్రైవర్
- డివైడర్‌పై కూర్చున్న డ్రైవర్‌ను ఢీకొట్టిన మరోలారీ.. అక్కడికక్కడే మృతి

ప్యాపిలి: రోడ్డు ప్రమాదంతో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ ప్రాణాపాయం తప్పిందని అనుకుంటూ డివైడర్‌పై కూర్చుని ఊపిరి పీల్చుకుంటుండగానే మరో లారీ రూపంతో ఢీకొట్టి మృత్యువు కబళించింది. మండల పరిధిలోని పోతుదొడ్డి వద్ద జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం పట్టణానికి చెందిన వీరయ్య నాయక్ (45), శంకర్ నాయక్ సోదరులు. వీరయ్య నాయక్ ఏపీ02 డబ్ల్యూ 5286 బొలోరా వాహనానికి డ్రైవర్‌గా పని చేస్తుండగా శంకర్‌నాయక్ క్లీనర్‌గా పని చేస్తున్నాడు. నూనె డబ్బాల లోడుతో శనివారం బొలోరా వాహనాన్ని కర్నూలు నుంచి అనంతపురం వైపు తీసుకెళ్తున్నారు. పోతుదొడ్డి వద్దకు రాగానే బొలోరా వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ వీరయ్య నాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అక్కడికి చేరుకున్న స్థానికులు గాయపడిన వీరయ్య నాయక్‌ను రోడ్డు పక్కనే డివైడర్‌పై కూర్చోపెట్టారు. అయితే కొద్ది సేపటిలోనే కర్నూలు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న టీఎస్ 52 హెచ్ 3350 లారీ అదుపు తప్పి డివైడర్‌పై కూర్చున్న వీరయ్య నాయక్‌పైకి దూసుకెళ్లింది. దీంతో వీరయ్య నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలతో బయటపడిన డ్రైవర్‌ను లారీ రూపంలో వచ్చిన మృత్యువు కబళించడం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. ప్యాపిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో గాయపడి డివైడర్‌పై కూర్చున్న డ్రైవర్



లారీ దూసుకెళ్లడంతో మృతి చెందిన డ్రైవర్

హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఉద్యోగినికి అవార్డు

డోన్: హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్మూలనపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించిన హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఉద్యోగిని సరస్వతికి ఆరోగ్య వైద్యశాఖ అధికారులు ఉత్తమ కౌన్సిలర్ అవార్డును అందజేశారు. జిల్లా కేంద్రం నంద్యాలలోని రామక్రిష్ణ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో సరస్వతికి అవార్డుతో పాటుప్రశంస పత్రాన్ని డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ అదనపు శాఖ అధికారి శారద బాయ్ అందజేశారు.

జగనన్న పాలనలో ప్రతికుటుంబానికి లబ్ధి

- అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: సీఎం వైఎస్ జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మండల కేంద్రం అవుకు-3 గ్రామ సచివాలయ పరిధిలో శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువనాయకులు కాటసాని ఓబులరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ, అవుకు సొసైటీ చైర్ పర్సన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డితో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మా బాగున్నావా.. అవ్వా పింఛన్ అందుతుందా అంటూ ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. అనంతరం ముస్లింల విన్నపం మేరకు పట్టణం సమీపంలోని కబర్‌స్థాన్, కొండపై ఉన్న ఈద్గాను సందర్శించారు. కబర్‌స్థాన్ ప్రహరీ నిర్మాణానికి డీఎంఫ్ నిధులు రూ.22 లక్షలు మంజూరు చేయిస్తామన్నారు. అదేవిధంగా ఈద్గా ప్రదేశం అన్యాక్రాంతం కాకుండా సొంత నిధులు విచ్చించి ఫెన్సింగ్ చేయిస్తానని ముస్లింలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి, ఈఓఆర్డీ రామ క్రిష్ణ వేణి, సర్పంచ్ మంద గుర్రమ్మ, ఈఓ అశ్విన్ కూమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా చరణ్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, కొవ్వూరు మద్దయ్య, వాయునంద గౌడ్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చిత్రంలో చల్లా కుటుంబ సభ్యులు

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

అవుకు: బలిజల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని, వారి ఆర్థిక ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. శనివారం అవుకు పట్టణంలో మూలమ్మ గుడి వద్ద రూ.1.20 కోట్లతో నిర్మించనున్న బలిజ కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ యువనాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, ముఖ్యనాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంధ్ర రెడ్డి, ముడియాల జయచంద్ర రెడ్డితో కలసి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లడుతూ వివాహ వేడుకలు నిర్వహించుకునేందుకు బలిజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తన దృష్టికి రావడంతో రూ.1.20 కోట్లు మంజూరు చేయించామని గుర్తుచేశారు. బలిజలకు అన్నివిధాలుగా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు కునుకుంట్ల రామన్న, నీరుకట్టు కిట్టన్న, నారయణ, ప్రసాద్, రమణ, వేణు గోపాల్, మధు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

కరువు మండలంగా ప్రకటించాలి

ప్యాపిలి: కరువు మండలంగా ప్యాపిలిని ప్రకటించాలని కోరుతూ శనివారం పట్టణంలో సీపీఐ నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు స్పందించి కరువు మండలంగా ప్రకటించాలని ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, సుంకయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్యప్రతాప్ కోరారు.